Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# ముళ్ళపూడి శ్రీదేవి 'నెమరేసిన మెమరీస్' – మానవ ప్రవృత్తులు

ఆచార్య రాచుగాల్ల రాజేశ్వరమ్మ
శాఖాధ్యక్షులు
తెలుగు అధ్యయన శాఖ
శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
తిరుపతి – 517502

**ఉపోద్ఘాతం:**

మనిషి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దేవి ప్రధానంగా కుటుంబం, తాను పుట్టి పెరిగిన వాతావరణం ఈ రెండింటితోపాటు నిరంతర సాహిత్యపఠనం బాల్యం నుండి అలవడడం ద్వారా సున్నితమనస్తత్వం, నిరాడంబరత, నిస్వార్థత, స్నేహసంపద, మొదలగు విలువైన మానవ ప్రవృత్తులు అలవడి మంచి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవడానికి సాహిత్య పఠనం దోహదపడుతుందని ముళ్ళపూడి శ్రీదేవిగారి ఆత్మకథ నెమరేసిన మెమరీస్"ను చదవడం ద్వారా బోధపడుతుంది. ముళ్ళపూడి శ్రీదేవి గారు తెలుగు సినీ సాహితీ రంగంలో తనదంటూ చెరగని ముద్రవేసిన ముళ్ళపూడి వెంకటరమణ గారి జీవిత భాగస్వామి. ఆమె తన బాల్య జ్ఞాపకాలను, రమణగారితో గడిపిన అర్థశతాబ్ది కాలంలోని అనుభవాలను, మధ్య తరగతి కుటుంబాలలోని రాగద్వేషాలను అధిగమించిన తీరును తన ఆత్మకథలో పూసగుచ్చినట్లు వివరించారు. రమణ గారి సినీ, సాహితీ వ్యాసాంగానికి అవసరమైనప్రశాంత జీవన వాతావరణాన్ని సమకూర్చే క్రమంలో శ్రీదేవి గారు చవిచూసిన సంఘటనలు భావోద్వేగాల సమ్మిళతమే ఈ "నెమరేసిన మెమరీస్". ఈ రచనలో శ్రీదేవి గారు నెమరేసుకున్న ఆ జ్ఞాపకాలను వివరించడమే ఈ వ్యాస ఉద్దేశం.

**కీలక పదాలు:**

ఆత్మకథ, ప్రక్రియ, జమాఖర్చులు, భావుకత, పన్నా, భరోసా, సహృదయత, మురుసుకొను.

**ప్రక్రియాపరిచయం:**

ఆధునిక సాహిత్య ప్రక్రియలలో ఒకటి స్వీయచరిత్ర. ఇది చాలా ఆకర్షణీయమైన ప్రక్రియ. స్వీయ చరిత్రకు 'జీవితకథ', 'ఎఱుక', 'ముచ్చట్లు', 'బ్రతుకుపుస్తకం', 'జ్ఞాపకాలు' మొదలగు పర్యాయపదాలు ఎన్నో ఉన్నా, 'స్వీయ చరిత్ర' అన్న పదమే బాగా రూఢమైంది. 1893లో మొదటి సారి గురజాడ శ్రీరామమూర్తిగారు 'స్వీయ చరిత్ర' అనుపదాన్ని ఉపయోగించినా, కందుకూరి ఈ పదాన్ని 1911లో బాగా ప్రచారంలోకి తీసుకవచ్చారు. వెన్నెలకంటి సుబ్బారావుగారు ఇంగ్లీషులో 1873లో తన స్వీయచరిత్రను రాసుకున్నారు. కందుకూరి 1911లో తన స్వీయచరిత్ర రాసుకున్నాడు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


**బాల్య జీవిత విశేషాలు:**

'ఆరుగొలను' మా ఊరు. మా ఊరంటే తాను పుట్టి పెరిగిన ఊరు. అది నండూరి వారి మొఖాసా. రెండు, మూడు కుటుంబాలు తప్ప ఊరంతా నండూరి వారే. మా పూర్వీకులకు ఏ నవాబో, రాజో, జమీందారో ఇనాముగా ఇచ్చిన గ్రామం. ఆ ఊరిలో 'ఆరు కొలనులు ఉన్నాయి కనుక ఆ పేరు వచ్చిందని, తన ఇంటి ముందు రోడ్డుకు అటువైపు పెద్ద చెరువు ఉండేదని తెలిపారు. ఇది గుడివాడకు 9 మైళ్ళ దూరంలో, హనుమాన్ జంక్షన్ కు 5 మైళ్ళ దూరంలో ఉంటుందని, తన ఊరు చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాలలో తన ఊరే పెద్ద ఊరని, ఆ ఊరిలో మూడు వీధి బడులుండేవని, ఐదు వరకు తాను నారాయణ బాబాయి వీధి బడిలో చదువుకున్నానని తెలిపింది.

ఈ విషయాలను చదవడం ద్వారా ఇంటిపేర్లు ఒక గ్రామము పేరు వెనక ఉన్న నేపథ్యాన్ని మనం అర్థం చేసుకోవచ్చు. అంతేకాదు చారిత్రక నేపథ్యం, ఆ గ్రామ ప్రత్యేకతను తెలిపే అంశాలు ప్రతి గ్రామానికి ఉంటాయన్న సత్యాన్ని మనం తెలుసుకోవచ్చు.

శ్రీదేవి గారి నాన్న ఆ ఊరి కరణం. పేరు సత్యనారాయణ. ఇంటిపేరు నండూరు. ' నండూరు' అనే ఊరు నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడిన వాళ్లు. నాన్న నండూరు సత్యనారాయణ' అనే రాసేవారు. అన్నయ్యలు 'నండూరి' అని రాసేవారు. ' జమ' అనే మాటను 'జ్మ' అనే రాసేవారు. ఎందుకు నాన్న అలా రాస్తావు? అని అడిగితే " నేను కరణాన్ని కదమ్మా! కరణాల భాష అలాగే ఉంటుందని" అనేవారు. ఆ ఊరి కరణంగా జీతం, ఆదాయం ఎక్కువ లేకపోయినా, ఊర్లో గౌరవం, పలుకుబడి ఉండేది అని ఆనాటికి సామాజిక గౌరవమును రాతలోని వైరుధ్యాన్ని పట్టించే అంశాలుగా గుర్తించవచ్చు. రాతను బట్టి కూడా ఆ వ్యక్తి ఏతరం, కాలానికి చెందినవారో గుర్తించడానికి పనికివచ్చే ఒక ఆకారంగా పరిగణించవచ్చు అనేది సత్యం.

అసలు ఆడపిల్లలు ఎక్కువగా బయటకు వచ్చేవారు కాదు. పేరంటానికో, గుడికో వెళ్ళవలసి వస్తే అమ్మల వెంటవెళ్ళాల్సిందే. సినిమా చూడాలంటే మా ఊరి పక్కనే కానుమోలులో టూరింగ్ టాకీసు ఉండేది. అక్కడికి ఎడ్లబండి కట్టుకుని వెళ్ళేవాళ్ళం. అలా 'బాలరాజు', నాలుగు సంవత్సరాల వయస్సులో గుడివాడలో రక్షరేఖ, కీలుగుర్రం, సినిమాలు చూసినట్లు గుర్తు, మొఖాసాదార్ల వంశం అనిగాని, పెత్తందార్ల పరంపర అనిగాని, కాకుండానే మా ఇంట్లో పుట్టడం నాకు చాలా గర్వం. అభిజాత్య గర్వం నాకు చాలా ఎక్కువ" అని తెలపడం శ్రీదేవి గారి ఆత్మగౌరవాన్ని పట్టిచ్చేవాక్యాలు బ్రాహ్మణ కుటుంబాలలోని ఆడపిల్లలు బయట తిరిగేవారు కారని అర్థం చేసుకోవచ్చు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఆకారం, కదిలే స్థితిని బట్టి పాలకడలి అందులో శయనించిన ఆదిశేషుడు, మొదలగు పౌరాణిక అంశాలను ఊహించుకోవడం మంచి భావుకతను కల్గించే లక్షణంగాను తండ్రి ఒక అవగాహన కల్పించడం గొప్పవిషయం. ఇది అన్నీ కుటుంబాలలో అందరికీ తెలియజెప్పే అవకాశం ఉండదని గ్రహించవచ్చు. ఒక అనుభూతి ఆధారంగా మరొక అనుభూతిని ఊహించుకొనే భావుక హృదయాన్ని చిన్న వయసులోనే పెంపొందించుకోవడం చాలా గొప్ప విషయం.


శ్రీదేవిగారు చిన్నవయస్సులో ఉన్నప్పుడు వాళ్ళ నాన్న చాలా తమషా అయిన కథలు చెప్పేవారని, వాటిలో– 1. తమల పాకుల కథ (పుట.36) 2. కంది పచ్చడి కథ, భారతం ఆధారంగా ధర్మరాజు, – ధుర్యోధనులకు చెడ్డవాడు, మంచివాడి పేర్లను రాసుక రమ్మనడం, కర్ణార్జునులకు బంగారు కొండల నిచ్చి దానం చెయ్యమనడం, ఎవరు ముందుగా దానం చేస్తే వారికి 'మహాదాత' అని పేరువస్తుందని చెప్పే కథలు ఆలోచనాత్మకంగాను, విజ్ఞానదాయకంగాను ఉన్నాయి.

'ఫిఫ్త్' ఫారంలో జనరల్ లెక్కలు, కాంపోజిట్ లెక్కలు అని రెండు రకాలుండేవి. ఎవరికి ఏది కావాలంటే అదే సెలక్టు చేసుకోవచ్చు. జనరల్ లెక్కలు కొంచెం తేలిక. కాంపోజిట్ కొంచెం కష్టం' అని తెల్పడం ఈ ఆత్మకథలో కనిపిస్తుంది. ఇది ఆనాటి విద్యాపాఠ్య ప్రణాళికలోని ప్రత్యేకత మనకు అవగతమవుతుంది.

శ్రీదేవిగారు ఫోర్త్‌ఫారంలో ఉండగా సుబ్బారావు బాబాయి మమ్మల్ని బెజవాడ రేడియో ప్రోగ్రాములకు తీసుకెళ్ళారు. (5, 6 సార్లు) మొదటి ప్రోగ్రాములో మొదట ఒక పాట, తర్వాత నాటకం, చివర్లో మళ్ళీ పాట. త్రిపురనేని వెంకటేశ్వరరావు రాసిన పాట.

"విశ్వ కళలను వెల్లి విరిసెడి – చిత్రశోభల చిమ్మివైచెడి –
తెలుగు కలమును, తెలుగు హలమును – తెలియజెప్పర తెలుగు బిడ్డా –
తెలుగు వారల తేటమాటల – తెలుగువారల తేనె పాటల
తెలుగు వారల మధుర గీతుల – తెలియజెప్పర తెలుగు బిడ్డా
తెలుగు వారల వీరరసమును – తెలుగువారల శౌర్య రసమును
తెలుగు వారల పౌరుషమ్మును – తెలియజెప్పర తెలుగు బిడ్డా !

అని అతి తేలికైన పదాలతో తెలుగువారి ప్రత్యేకతను, భాషా సౌందర్యాన్ని, శౌర్య పరాక్రమాలను, అలతి అలతి మాటలతో కూర్చిన ఇటువంటి పాటలను పాడటం, రేడియో ద్వారా తెలుగులోకానికి తెలియజెప్పటం ఈ కార్యక్రమం ద్వారా నెరవేరడం మంచిపని. పిల్లలకు



Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**వివాహ జీవితం:**

శ్రీదేవిగారి వివాహ విషయం వాళ్ళ అన్న పార్థు 'బాపుగారిని మా చెల్లెలికి మంచి సంబంధం ఏదైనా చెప్పమని అడిగాడు. ఆయన ముళ్ళపూడి వెంకటరమణ గారి పేరు చెప్పాడు. బెజవాడలో అన్న నండూరి రామమోహన్ గారి ఇంట్లో పెండ్లిచూపులు జరిగాయి. నాన్న పెళ్ళి ఖర్చులకోసం పొలం అమ్మకానికి పెట్టాడు. సరైన రేటురాక అమ్మడం ఆలస్యమైంది. పొలం అమ్మకం అయితే గాని పెళ్ళి చెయ్యలేని స్థితిలో ఉన్న నాన్నకు కట్నం అక్కరలేదని, పెళ్ళి ఖర్చుకు 2000 రూ. తానే ఇచ్చి జనవరి 26వ తేదీన వివాహం జరిపించమని రమణగారు ఆదేశించారట. కేవలం ఆరురోజుల్లో పెళ్ళి కార్యక్రమాలు జరిపించారని, పెళ్ళికి శ్రీశ్రీ, ఆరుద్ర, కొడవటిగంటి, రావికొండలరావు, వి.ఎ.కె. రంగారావు, దాశరథి, వివి రాఘవయ్య, పూసపాటి కృష్ణంరాజు, నవోదయ రామమోహన్‌రావు మొదలగు ప్రముఖులు హాజరయ్యారని తెలిపారు.

45 సం॥నుండి బాపు రమణలు ఒకే ఇంట్లో ఉంటున్నాం. ఇన్నేళ్లైనా బాపుగారి పద్ధతి ఒకేలా ఉంటుంది. ఆడవాళ్ళతో మాట్లాడటానికి మహా మొహమాట పడతారు. అవసరమైతేనే మాట్లాడటం, అవసరమైనంతే మాట్లాడడం ఆయన నైజమని తెలిపారు.

శ్రీదేవి అత్తగారి గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. (కోడలంటే ఎంత ఇష్టమో) ఏ పనిని చేయనివ్వ కుండా బంగారు బొమ్మలా చూసుకొనేది. వారిద్దరి అనుబంధం అత్తాకోడళ్ళు మాదిరిగా గాక తల్లీ కూతురి మధ్య ఉన్న అనుబంధంగా, దర్శనమిస్తుందని తెలుసుకోవచ్చు.

'ఆరుగొలను' పాదులో పుట్టి పెరిగిన నండూరి వంశవృక్షం శాఖోపశాఖలుగా విస్తరిల్లి ఆరుగొలను కీర్తిని ప్రపంచమంతా చాటి చెప్తోంది. ఈ ఊరు, ఈ వంశంలో పుట్టినందుకు నాకెంతో గర్వంగా ఉంటుంది. 2011 జనవరిలో వారి అబ్బాయి బుజ్జి ఇంట్లో నండూరి అండ్ కో గెట్‌టుగెదర్ ఏర్పాటు చేశాం. అన్నయ్యలు, వదినలు వారిపిల్లలు, పెదనాన్న కొడుకు వారి కొడుకులు, కోడళ్ళు నండూరి అల్లుళ్ళు, కోడళ్ళు, మనవళ్ళు, మనవరాళ్ళు అందరూ పాల్గొన్నారు. ఆ సమావేశంలో ఆరుగొలను కబుర్లు ఎడతెగకుండా ప్రవహించాయని, ఈ జ్ఞాపకం పొగడపూలవాసనలాగా ప్రేమలు అభిమానాలు, పరిమళించడానికి సరిపోతాయని వివరించారు. ఇది వారి కుటుంబ సభ్యుల మధ్య ఉన్న అనురాగాలకు, అనుబంధాలకు నిదర్శనం. ఆధునికోత్తర కాలంలో ఎవరికి వారుగా ఏకాకిగా, ప్రేమలు, రక్త సంబంధాలు తెంపుకొని అశాంతిలో జీవిస్తున్న ప్రస్తుత సమాజానికి ఇది ఒక ఆదర్శ ప్రాయం.

**శ్రేయోభిలాషుల వాక్కులు వేద వాక్కులు:**

ముళ్ళపూడి రమణ– కుటుంబం అప్పర్ సామికోయిల్ వీధి నుంచి మోబ్రేస్ రోడ్డు ఇంటికి

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:1(7), January 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఈ స్నేహం ఎన్ని జన్మల బంధం! కష్టార్జితం ఆస్తులు ధారపోసి, స్నేహితుడి ఇల్లు నిలబెట్టడం ఇక్కడ గాక, మరెక్కడా జరగదు. తన పిల్లల ఆస్తిలో స్నేహితుడి పిల్లలకు భాగం పంచి ఇచ్చే ఔదార్యం మరెక్కడా ఉండదు. బాపుగారి ప్రేమ, అభిమానం చూసి రమణగారు చలించిపోయారు. కళ్ళనీళ్ళు పెట్టుకున్నారు.

ఈ వాక్యాలు, వారి అనుబంధం, బాపు రమణల స్నేహబంధంకు విలువకట్టలేము. మాటల్లో చెప్పలేనిది. అవి జన్మజన్మల బంధం అంతే. బాపుగారి స్టూడియో పెద్దది. అక్కడే రమణ గారు కూర్చొని రాసుకునేవారు. గంటల తరబడి ఇద్దరూ కూర్చుని కాలక్షేపం చేసేవారు. వాళ్ళకి మూడో మనిషి అక్కరలేదు. కష్టం సుఖం, మంచిచెడూ, సినిమాలు, సంగీతం, కథలూ, బొమ్మలు ఒకటేమిటి కూర్చుని మాట్లాడుకుంటూ ఎంజాయ్ చేసేవారు.

**సత్కారాలు:**

తెలుగు యూనివర్శిటీ రమణగారికి డాక్టరేట్ ఇచ్చింది. చాలా ఆశ్చర్యపోయారు. స్కూలు ఫైనల్ దాటని వాడికి డాక్టరేట్ రావడం కలలో కూడా ఊహించని విషయం. ఇదంతా మా అమ్మా నాన్నల ఆశీర్వాదం అనుకున్నారు. 20 11లో ఇరువురుకి ఎన్‌టిఆర్ స్మారక పురస్కారం ఇచ్చారు. రఘుపతి వెంకయ్య అవార్డు బాపు రమణగార్లకు సంయుక్తంగా ఇచ్చినపుడు మాకంటే సీనియర్లు, పెద్దలు, పరిశ్రమలో ఉండగా ఈ అవార్డు మాకు రావడం నిజంగా అదృష్టమనుకున్నారు. కళామ తల్లికి తాను ప్రత్యేకంగా చేసిన సేవ, ఉద్దరింపు తానేమీ చేయలేదని అనేవారు.

కొన్ని సంవత్సరాల తర్వాత శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వారు డాక్టరేట్ ఇచ్చారు. చదువుకోనివాడికి రెండు డాక్టరేట్లు అని మురుసుకున్నారు రమణగారు.

ఎమ్.బి.ఎస్. ప్రసాద్ మాకు మంచి మిత్రుడు. రమణ గారి అభిమాని. రమణగారి రచనలన్నీ ఎక్కడెక్కడినుంచో సేకరించి, ఎనిమిది సంపుటాలుగా, సాహితీ సర్వస్వం పేరుతో తయారు చేశారు. విశాలాంధ్ర వారు ప్రచురించారు. అవి విపరీత ప్రజాదరణ పొందాయి. 2011 ఫిబ్రవరి 3వ శివ ఫౌండేషన్ వారు ఘంటసాల స్మారక పురస్కారం బాపు రమణలకిచ్చారు.

రమణగారు ఫిబ్రవరి 23వ రాత్రి దగ్గు ఆయాసంతో బాధపడ్డారు. అర్థరాత్రి దాటాక 24న శ్రీదేవి గారిని లేపి 'ఆయాసంగా ఉంది బాపుని పిలుపు' అన్నారు. చివరిసారిగా బాపుగారిని చూసి రెండు చేతులు పైకెత్తి నమస్కారం చేసి కళ్ళు మూశారు రమణగారు. అని చివరిదశలోను వారి ఆత్మీయత, అభివ్యక్తమవుతుంది.

నేను మొండిదాన్ని రమణగారు పోయినప్పుడు నేను ఏడవలేదు. ఆయన పోయారని ఏడుపురాలేదు. ఆయన లేరని ఏడుపువస్తుంది. నాతో మాట్లాడేందుకు, నా సందేహాన్ని తీర్చేందుకు,